

టైమ్స్
T-SAT
E-Magazine from T-SAT NETWORK
TELANGANA RISING 2047
సెప్టెంబర్ 2025
Vol. VII, Issue 42




















## సెప్టెంబర్ 21

# అంతర్జాతీయ శాంతి దినోత్సవం



టి-సాట్ అందిస్తున్న ఉద్యోగ సమాచారంతో..

టి-సాట్ గతవార ప్రసార విశేషాలు మళ్ళీ
మీ టి-సాట్ టైమ్స్ ఈ-మ్యాగజైన్‌లో...

టైమ్స్
E-Magazine from T-SAT NETWORK
ఇ-మ్యాగజైన్



TSAT.TV
SEPTEMBER 2025
Vol. VII, Issue 42
http:softnet.telangana.gov.in



శాంతి సామాజిక పురోగతికి పునాది. భౌతిక సంపదకు, నైతిక పురోగతికి మధ్య అభిలషణీయమైన సమతుల్యం ఉంటేనే వ్యక్తికి శాంతి, సమాజానికి అభ్యుదయమూనూ. సత్యం, జ్ఞానం, ధర్మం, దయ, శాంతి, ఓర్పులు ప్రపంచంలోని శాంతి, సౌభ్రాతృత్వాలకు సాధనాలు కావాలి. ప్రభుత్వం మరియు సాధికారత, ఆర్థిక అభివృద్ధి, వైద్యం మరియు సయోధ్య, సాంఘికీకరణ, సంఘర్షణ యొక్క మానవీకరణ అనే ఐదు ప్రక్రియల ద్వారా వ్యక్తిగత, సామాజిక, రాజకీయ, సంస్థాగత, పర్యావరణ స్థాయిల్లో శాంతి ప్రమాణాలు బలోపేతం అవుతాయి. వీటిని అక్షరాలా అమలు చేయాలనే ఉద్దేశ్యంతోనే 2001లో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ అంతర్జాతీయ శాంతి దినోత్సవాన్ని ప్రకటించింది. ప్రతీ ఏటా సెప్టెంబరు 21న జరుపుకునే ఈ ఉత్సవాన్ని అహింస మరియు కాల్పుల విరమణను పాటించడం ద్వారా ఆదర్శాలను బలీయం చేయడం కోసం నిర్వహిస్తారు. ఈ సంవత్సరం "శాంతియుత ప్రపంచం కోసం ఇప్పుడే చర్య తీసుకోండి" అనే థీమ్‌తో జరుపుకుంటున్నాం. ప్రపంచ శాంతికి ముప్పు కలిగించే సవాళ్లను పరిష్కరించడానికి సమిష్టి చర్యల అవసరాన్ని ఇది గుర్తు చేస్తుంది. అంధకారంలో ఉన్న ప్రపంచానికి వెలుతురు ఇవ్వాలంటే మనం దీపంగా మారాలి, లేదా కాంతిని ప్రతిబింబించే అద్దంగా అయినా మారాలి. ఏమంటారు?

*బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి*
*సీఈవో టి-సాట్*


- టి-సాట్ లైవ్: స్మార్ట్ ఫోన్ అడిక్షన్ నుండి బయటపడడం ఎలా?
- సంకల్పబలంతో లక్ష్యాలను చేరుకోవాలి: మహాశృంగ దాస
- నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్: గైడెన్స్ కార్యక్రమాలు
- జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్: గైడెన్స్ తరగతులు
- ఆర్ఆర్‌బీ గ్రూప్-డి పోటీ పరీక్షలపై టి-సాట్ శిక్షణా పాఠాలు
- ఐబిపిఎస్ క్లరికల్ పోటీ పరీక్షలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు
- లో కాస్ట్ మోడల్ మేకింగ్: న్యూటన్ లాస్ మోడల్స్ తయారీ
- కరెంట్ అఫైర్స్; ఆగస్టు 2025 – తెలంగాణ అంశాలు
- నిరుద్యోగ యువత కోసం ఉద్యోగావకాశాల సమాచారం
- మనోమిత్ర: లిటిల్ మైండ్స్ – బిగ్ కేర్ ప్రత్యక్ష కార్యక్రమం
- ఆరోగ్యమిత్ర: స్క్రీన్ ఎక్స్పోజర్ పెరిగితే మయోపియా రావచ్చా?
- రైతుమిత్ర: వరి సాగులో వచ్చే తెగుళ్ళు – సస్యరక్షణ చర్యలు
- టి-సాట్ ప్రసారం చేస్తున్న వచ్చే వారం కార్యక్రమాల వివరాలు


## టి-సాట్ లైవ్: స్మార్ట్ ఫోన్ అడిక్షన్ నుండి బయటపడడం ఎలా?



స్మార్ట్ ఫోన్ మంచి కోసమే కనుగొన్నప్పటికీ చెడు కోసమే ఎక్కువ వినియోగించడం అలోచించవలసిన విషయమని ఎడ్యుకేషనల్ కౌన్సిలర్, డా. బి. నరేష్ అన్నారు. స్మార్ట్ ఫోన్ అడిక్షన్ నుండి బయటపడడం ఎలా? అనే అంశంపై టి-సాట్ ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రసారం చేసింది. ఆ సందర్భంగా స్మార్ట్ ఫోన్ అడిక్షన్ వలన పిల్లలు చదువులో వెనుకబడుతున్నారని, మానసిక, శారీరక రుగ్మతలకు లోనవుతున్నారని, క్రైమ్ రేటు పెరుగుతున్నదని నరేష్ పేర్కొన్నారు. సాంకేతిక నిపుణులు నల్లమోతు శ్రీధర్ మాట్లాడుతూ పిల్లలు స్మార్ట్ ఫోన్ వినియోగిస్తున్నప్పుడు, తల్లిదండ్రులు వారిని పేరెంటల్ కంట్రోల్ యాప్స్ ద్వారా నియంత్రించగలిగితే సమస్య దూరం కావచ్చని అన్నారు. సైకియాట్రిస్ట్ డాక్టర్ పూజిత రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ మనిషిని ఎలా మత్తులో ఉంచుతాయో అలానే స్మార్ట్ ఫోన్ వినియోగం వలన మనిషి మెదడు దేహంలోని అవయవాలను అదుపుచేయగల సామర్థ్యాన్ని కోల్పోనిస్తుందని, అదే వ్యసనంగా మారి ఎన్నో వ్యాధులకు గురి చేస్తుందని పేర్కొన్నారు.

### IBPS

ఐబిపిఎస్ ఆధ్వర్యంలో క్లరికల్ ఉద్యోగాలకు నిర్వహించబడుతున్న పోటీ పరీక్షలపై టి-సాట్ ప్రత్యేక శ్రద్ధ వహించి అవగాహన తరగతులను ప్రసారం చేస్తుంది. నిపుణ ఛానల్ లో....

Continued on page 06

### RRB GROUP - D

రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ ఆధ్వర్యంలో దక్షిణ మధ్య రైల్వే జోన్ లో గ్రూప్-డి ఉద్యోగాల కోసం పోటీ పడుతున్న అభ్యర్థులను దృష్టిలో పెట్టుకొని టి-సాట్ శిక్షణా తరగతులను....

Continued on page 05

### GENREAL STUDIES

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించే అన్ని పోటీ పరీక్షలకు సరిపోయేలా పాఠ్యాంశాలన్నింటికి కలిపి అవగాహన తరగతులను రూపొందించి ప్రసారం చేయటంలో టి-సాట్....

Continued on page 03

### AROGYAMITHRA

నేటి కాలంలో మయోపియా రోజురోజుకు పెరగడమే కాకుండా దాని వలన ఎన్నో నష్టాలు వాటిల్లుతున్నాయని పేర్కొన్నారు కాటరాక్ట్ అండ్ రిఫ్రాక్టివ్ సర్జన్ డా. పి. రోహిణి అన్నారు.

Continued on page 12

### RAITHUMITHRA

తెలంగాణలో వరి పంటను సుమారు 65 లక్షల హెక్టార్లలో అధికంగా సాగు చేస్తున్నారని వ్యవసాయ శాస్త్రవేత్త డా. టి. కిరణ్ బాబు తెలియజేశారు. ఈ వారం టి-సాట్ నెట్వర్క్...

Continued on page 13

SUBSCRIBE NOW

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## సంకల్పబలంతో లక్ష్యాలను చేరుకోవాలి: మహాశృంగ దాస



రాష్ట్ర విద్యా శాఖ ఆధ్వర్యంలో టి–సాట్ వేదికగా విలువల విద్య అనే అంశంపై ప్రత్యేక కార్యక్రమాలు ప్రసారమయ్యాయి. ప్రాథమిక, ఉన్నత ప్రాథమిక విద్యార్థుల కోసం ప్రసారమైన కార్యక్రమంలో సంకల్పబలం ఉన్నవారే విజయం సాధిస్తారు అనే అంశంపై ఇస్కాన్, తెలంగాణ అధ్యక్షులు శ్రీ మహాశృంగ దాస గారు విద్యార్థులకు ఉద్బోధ చేశారు. మనలోని కలలకు, కోరికలకు సంకల్పబలాన్ని చేర్చి లక్ష్యాలను చేరుకోవాలని విద్యార్థులను కోరారు. ఉన్నత విద్యార్థులను ఉద్దేశిస్తూ జరిగిన మరో కార్యక్రమంలో “ద ఆర్ట్ ఆఫ్ షేరింగ్” అంశంపై మహాశృంగదాస మాట్లాడుతూ ఉన్నత విలువలను సమాజంలోని అందరికీ పంచాలని అన్నారు. లబ్ద ప్రతిష్టులైన మదర్ థెరిస్సా, మహాత్మా గాంధీ, మార్టిన్ లూథర్ కింగ్ వంటి వారు తమ అనుభవాలను, ప్రేమను, జ్ఞానాన్ని పంచి ఎందరికో ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా శాఖ అడిషనల్ డైరక్టర్ శ్రీహరి, సైట్ డైరక్టర్ ఎస్. విజయలక్ష్మి బాయి, ఇస్కాన్ కోఆర్డినేటర్స్ అచ్యుత దాస, ఉదయ మాల పాల్గొనగా, సమన్వయకర్తగా సైట్ ఉపాధ్యాయులు ఎమ్. కల్పన వ్యవహరించారు.

## చరిత్రలో ఈ రోజు–సెప్టెంబర్ 15

- భారతదేశం లో ఇంజనీర్ల దినోత్సవము (మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినం)
- దూరదర్శన్ వ్యవస్థాపక దినోత్సవం (మొదటి టెలివిజన్ కార్యక్రమం ఢిల్లీలో ప్రారంభమైంది) – 1959
- భారతదేశపు ప్రముఖ ఇంజనీరు మోక్షగుండం విశ్వేశ్వరయ్య జననం – 1861
- అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవం (UNO)
- సిఎన్ అన్నదురై (తమిళనాడు మొదటి ముఖ్యమంత్రి) పుట్టినరోజు – 1909
- ప్రముఖ బెంగాలీ నవలా రచయిత మరియు కథా రచయిత శరత్ చంద్ర చటోపాధ్యాయ్ జననం – 1876
- ఉచిత డబ్బు రోజు
- ప్రపంచ లింఫోమా అవగాహన దినం
- తొలి తెలుగు టాకీ చిత్రం భక్తప్రహ్లాద విడుదల – 1931
- **భారతీయ సినీ నటి రమ్యకృష్ణ పుట్టినరోజు – 1970**

## నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్: గైడెన్స్ కార్యక్రమాలు



ప్రతీ సంవత్సరం జాతీయ ఉపకార వేతనం కోసం జరుగుతున్న నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ “ఎన్ఎమ్ఎమ్ఎస్” పోటీ పరీక్షకు హాజరవుతున్న ఎనిమిదవ తరగతి విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని నిపుణుల ఆధ్వర్యంలో రూపొందించిన శిక్షణా తరగతులను టి–సాట్ ప్రసారం చేస్తోంది. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు టి–సాట్ విద్యా చానల్ లో ప్రసారం అవుతున్న గతవారం అవగాహన తరగతులలో మ్యాథ్స్, సోషల్, బయాలజీ అంశాలను నిపుణులు వివరించారు. మ్యాథ్స్ లో ట్రయాంగిల్స్, రేషియో అండ్ ప్రొపోర్షన్, మెన్సురేషన్, ఎక్స్పోనెంట్స్ అండ్ పవర్స్, ప్లేయింగ్ విత్ నంబర్స్ ప్రసారం అయ్యాయి. సోషల్ సబ్జెక్టులో ల్యాండ్ అండ్ టెనెన్ట్స్ అండర్ ద బ్రిటీష్ పీరియెడ్, ఫ్రీడమ్ మూవ్మెంట్ ఇన్ హైదరాబాద్ స్టేట్, రెయిన్ అండ్ రివర్స్ అంశాలు ప్రసారమయ్యాయి. బయాలజీలో భాగంగా అవర్ ఫుడ్, సెల్ – బేసిక్ యూనిట్ ఆఫ్ లైఫ్ అంశాలను నిపుణులు వివరించారు.

“కొద్దిపాటి నిర్లక్ష్యమే కొండంత సమస్యకు దారి తీస్తుంది” – ఫ్రాంక్లిన్


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

# NMMS

| |
|---|
| NMMS - SAT (Scholarship) Exam - 2025 \| Maths (E/M) - Ratio & Proportion \| T-SAT |
| NMMS - SAT (Scholarship) Exam - 2025 \| Social - Freedom Movement in Hyderabad State \| T-SAT |
| NMMS - SAT (Scholarship) Exam - 2025 \| Maths (E/M) - Mensuration \| T-SAT |
| NMMS - SAT (Scholarship) Exam - 2025 \| Social - National Movement the last Phase 1919 - 1947 \| T-SAT |
| NMMS - SAT (Scholarship) Exam - 2025 \| Maths (E/M) - Exponents And Powers \| T-SAT |
| NMMS - SAT (Scholarship) Exam - 2025 \| Social - Rain And Rivers \| T-SAT |
| NMMS - SAT (Scholarship) Exam - 2025 \| Maths - Playing with Numbers (Part-1) \|T-SAT |
| NMMS - SAT (Scholarship) Exam - 2025 \| Biology - Our Food \| T-SAT |
| NMMS - SAT (Scholarship) Exam - 2025 \| Maths - Playing with Numbers (Part-2) \|T-SAT |
| NMMS - SAT (Scholarship) Exam - 2025 \| Biology - Cell - Basic Unit of Life \| T-SAT |
| NMMS - SAT (Scholarship) Exam - 2025 \| Social - Ocean and Fishing \| T-SAT |

## జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్: గైడెన్స్ పాఠాలు




కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించే అన్ని పోటీ పరీక్షలకు సరిపోయేలా పాఠ్యాంశాలన్నింటికి కలిపి అవగాహన తరగతులను రూపొందించి ప్రసారం చేయటంలో టి-సాట్ ముందుంటుంది అనే సంగతి తెలిసిందే. అలా రూపుదిద్దుకున్నవే జనరల్ స్టడీస్ ఫర్ అల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ కార్యక్రమాలు. ప్రతీ రోజు క్రమం తప్పకుండా నిపుణ, విద్య ఛానళ్ళలో ప్రసారం చేస్తూ ఔత్సాహిక ఉద్యోగార్థులకు అండగా నిలుస్తున్నది టి-సాట్. గతవారం తరగతులలో ఫిజిక్స్ సబ్జెక్టులో లైట్, ఎలక్ట్రిసిటీ, మ్యాగ్నటిజమ్, మెకానిక్స్ పాఠాలపై నిపుణులు వివరించారు. ఇండియన్ పాలిటీకి సంబంధించి ప్రియాంబుల్, అర్థం, ప్రాధాన్యత, సివిల్ సర్వీసెస్, వికేంద్రీకరణ అండ్ స్థానిక పాలన అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. వరల్డ్ జాగ్రఫీలో భాగంగా జియోమార్ఫాలజీ, క్లైమాటాలజీ, ఓషియానోగ్రఫీ, కాంటినెంట్స్ మొదలైన పాఠాలు నిపుణులు బోధించారు. క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ లో అరిథమెటిక్ కు సంబంధించి వర్క్స్ అండ్ వేజెస్, టైమ్ అండ్ డిస్టేన్స్, ట్రైన్స్, బోట్స్ అండ్ స్ట్రీమ్స్, గేమ్స్-రేసెస్ మొదలైన పాఠాలను వివరించడం జరిగింది.

# GENERAL STUDIES

| |
|---|
| General Science - Physics - Light (Part-3) \| General Studies for All Competitive Exams |
| Indian Polity & Constitution - Preamble \|\| General Studies for All Competitive Exams \|\| T-SAT |
| Quantitative Aptitude - Arithmetic - Works and Wages (Part-3) \| GS for All Competitive Exams |

"మన జీవితమే మనకు ఉపాధ్యాయుడు, అది నిరంతరం మనకు పాఠాలు నేర్పుతూనే ఉంటుంది" – బ్రూస్‌లీ

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

# IBPS CRASH COURSE

| |
|---|
| General Science - Physics - Light (Part-4) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| World Geography - Climatology (P-1) (శీతోష్ణస్థితి శాస్త్రము) \| General Studies for All C.E \| T-SAT |
| Quantitative Aptitude - Arithmetic - Time And Distance (Part-1) \| GS for All Competitive Exams |
| Governance (Public Administration) - అర్థం, ప్రాధాన్యత \| GS for all CE \| T-SAT |
| World Geography - Climatology (P-2) (శీతోష్ణస్థితి శాస్త్రము) \| General Studies for All C.E \| T-SAT |
| Quantitative Aptitude - Arithmetic - Time And Distance (Part-2) \| GS for All Competitive Exams |
| Governance (Public Administration) - పరిపాలన - సుపరిపాలన \| General Studies for all Competitive Exams |
| General Science - Physics - Electricity (Part-1) \| General Studies for All Competitive Exams \|T-SAT |
| General Science - Physics - Electricity (Part-2) \| General Studies for All Competitive Exams \|T-SAT |
| Governance (Public Administration) - Civil Services \| General Studies for all Competitive Exams |
| Quantitative Aptitude - Arithmetic - Trains (Part-1) \|\| GS for All Competitive Exams \|\| T-SAT |
| World Geography – Oceanography (సముద్ర శాస్త్రం) (Part-1) \| General Studies for All CE \| T-SAT |
| Quantitative Aptitude - Arithmetic - Trains (Part-2) \|\| General Studies for All Competitive Exams |
| World Geography – Oceanography (సముద్ర శాస్త్రం) (Part-2) \| General Studies for All CE \| T-SAT |
| General Science - Physics - Magnetism (అయస్కాంతత్వము) \| General Studies for All Competitive Exams |
| Governance (Public Administration)-వికేంద్రీకరణ మరియు స్థానిక పాలన(p-1) \| General Studies for all CE |
| Governance (Public Administration)- వికేంద్రీకరణ మరియు స్థానిక పాలన (Part-2) \| GS for all CE \| T-SAT |
| General Science - Physics - Mechanics (Part-1) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| World Geography - Continents (ఖండాలు) \| General Studies for All C.E \| T-SAT |
| Quantitative Aptitude - Arithmetic - Boats and Streams \|\| General Studies for All Competitive Exams |
| General Science - Physics - Mechanics (Part-2) \| General Studies for All Competitive Exams \| T-SAT |


"గొప్ప విజయానికి అసలు రహస్యం ఆత్మవిశ్వాసమే" - ఎమర్సన్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

## ఆర్ఆర్‌బీ గ్రూప్–డి పోటీ పరీక్షలపై టి–సాట్ శిక్షణా పాఠాలు

రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ ఆధ్వర్యంలో దక్షిణ మధ్య రైల్వే జోన్ లో గ్రూప్–డి ఉద్యోగాల కోసం పోటీ పడుతున్న అభ్యర్థులను దృష్టిలో పెట్టుకొని టి–సాట్ శిక్షణా తరగతులను ప్రసారం చేస్తున్న సంగతి తెలిసిందే. అభ్యర్థుల ఆదరణకు నోచుకున్న గత వారం పాఠాలను పరిశీలిద్దాం. అంతర్జాతీయ సంబంధాలలో ఇండియా–యుకె, యుఎన్ఓ అండ్ ఇట్స్ ఆర్గనైజేషన్స్, జి7జి21, క్వాడ్ గ్రూప్, ఒపెక్ మొదలైన అంశాలను నిపుణులు బోధించారు. వెర్బల్ రీజనింగ్ లో భాగంగా క్యాలండర్, వెన్ డయాగ్రమ్స్, బ్లడ్ రిలేషన్స్, డాటా సఫిషియన్సీ, పజిల్ టెస్ట్ పాఠాలను వివరించారు. ఇండియన్ ఎకానమీలో భాగంగా బ్యాంకులు, ఆర్థిక సంస్కరణలు, డెవలప్మెంట్ ఇండెక్స్, నిరుద్యోగం వంటి పాఠ్యాంశాలను నిపుణులు విశ్లేషించారు. కాగా ఇండియన్ హిస్టరీలో భాగంగా సాంఘిక మత సంస్కరణోద్యమాలు, భారత జాతీయ కాంగ్రెస్, భారత జాతీయోద్యమం, మితవాదులు, అతివాద యుగం రివల్యూషనరీ యాక్టివిటీస్ అంశాలపై అవగాహన తరగతులు ప్రసారమయ్యాయి.




## RRB GROUP - D 2025

- RRB Group D - International Relations - Other Countries (India-UK) || T-SAT
- RRB Group - D | Verbal Reasoning - Calendar (క్యాలెండర్) (Part-1) | T-SAT
- RRB Group D - General Awareness - Indian History (Modern) - సాంఘిక - మత సంస్కరణోద్యమాలు (పార్ట్-1)
- RRB Group - D | Indian Economy – Banks (బ్యాంకులు) (పార్ట్-2) | T-SAT
- RRB Group - D | Verbal Reasoning - Calendar (క్యాలెండర్) (Part-2) | T-SAT
- RRB Group D - General Awareness - Indian History (Modern) - సాంఘిక - మత సంస్కరణోద్యమాలు (పార్ట్-2)
- RRB Group - D | International Relations - UNO and its Organs (Part – 01) | T-SAT
- RRB Group - D | Indian Economy - Aarthika Samskaranalu (ఆర్థిక సంస్కరణలు) (Part-1) | T-SAT
- RRB Group - D | International Relations - UNO and its Organs (Part - 02) | T-SAT
- RRB Group - D | Indian Economy - Aarthika Samskaranalu (ఆర్థిక సంస్కరణలు) (Part-2) | T-SAT
- RRB Group - D | Verbal Reasoning - Mathematical Operations | T-SAT
- RRB Group D - General Awareness - Indian History (Modern) - భారత జాతీయ కాంగ్రెస్ (పార్ట్-1) | T-SAT
- RRB Group - D | International Relations - UNO and its Organs (Part - 3) | T-SAT


“స్వశక్తిపై ఆధారపడిన వ్యక్తి ఎప్పటికీ ఆనందంగా ఉంటాడు” - రూజ్‌వెల్ట్


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# RRB GROUP - D 2025

| |
|---|
| RRB Group - D \| Verbal Reasoning - Venn - Diagrams \| T-SAT |
| RRB Group - D \| Indian Economy - Development Index \| T-SAT |
| RRB Group D - General Awareness - Indian History (Modern) - Indian National Movement (Part-2) |
| RRB Group - D \| International Relations - G7 And G21 \| T-SAT |
| RRB Group - D \| Verbal Reasoning - Blood Relations \| T-SAT |
| RRB Group D - General Awareness - Indian History (Modern) - మితవాదులు (Moderat - Era) \| T-SAT |
| RRB Group - D \| Indian Economy - Development International Trade (Part-1)\| T-SAT |
| RRB Group - D \| Indian Economy - Development International Trade (Part-2)\| T-SAT |
| RRB Group - D \| International Relations - QUAD Group \| T-SAT |
| RRB Group - D \| Verbal Reasoning - Data Sufficiency \| T-SAT |
| RRB Group D - General Awareness - Indian History (Modern) - Athivada Yugam \| T-SAT |

## ఐబిపిఎస్ క్లరికల్ పోటీ పరీక్షలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు




ఐబిపిఎస్ ఆధ్వర్యంలో క్లరికల్ ఉద్యోగాలకు నిర్వహించబడుతున్న పోటీ పరీక్షలపై టి-సాట్ ప్రత్యేక శ్రద్ధ వహించి అవగాహన తరగతులను ప్రసారం చేస్తుంది. నిపుణ ఛానల్ లో సాయంత్రం ఏడు నుండి రాత్రి తొమ్మిది గంటల వరకు, విద్య ఛనల్ లో ఉదయం ఏడు నుండి తొమ్మిది గంటల వరకు ప్రసారమైన గతవారం తరగతులను పరిశీలించండి. ఇంగ్లీష్ సబ్జెక్టులో ఫిల్ ఇన్ ద బ్లేంక్స్, ఆర్టికల్స్, క్వశ్చెన్ టాగ్స్, టెన్సెస్, డైరక్ట్ అండ్ ఇండైరక్ట్ స్పీచ్, యాక్టివ్ అండ్ పాసివ్ వాయిస్ అంశాలపై నిపుణులు అవగాహన చేశారు. బ్యాంకింగ్ ఎవేర్నెస్ లో భాగంగా ఇండియన్ ఫైనాన్షియల్ సిస్టమ్, క్యాపిటల్ మార్కెట్, స్టాక్ మార్కెట్, స్టాక్ మార్కెట్ టెర్మినాలజీ వంటి అంశాలను వివరించారు.

# IBPS CRASH COURSE

| |
|---|
| IBPS Crash Course - General English - Fill In The Blanks (PART-1) \| T-SAT |
| IBPS Crash Course - General English - Fill In The Blanks (PART-2) \| T-SAT |
| IBPS Crash Course - Banking Awareness - RBIS Monetary Policy (part-1) \| T-SAT |

“తనను తాను ద్వేషించుకోవడం మొదలుపెట్టిన వ్యక్తికి పతనం తప్పదు” – స్వామి వివేకానంద

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

# IBPS CRASH COURSE

| |
|---|
| IBPS Crash Course - Banking Awareness - RBIS Monetary Policy (part-2) \| T-SAT |
| IBPS Crash Course - General English - Subject, Predicate & Types of Sentences \| T-SAT |
| IBPS Crash Course - General English - Articles (Part-1) \| T-SAT |
| IBPS Crash Course - Banking Awareness - Indian Financial System \| T-SAT |
| IBPS Crash Course - Banking Awareness - Capital Market & Other Stock Exchanges \| T-SAT |
| IBPS Crash Course - General English - Articles (Part-2) \| T-SAT |
| IBPS Crash Course - General English - Question Tags \| T-SAT |
| IBPS Crash Course - General English - Modal Verbs - May, Maybe & Might \| T-SAT |
| IBPS Crash Course - General English - Modal Verbs - Shall, Should, Will, Would, Can & Could \| T-SAT |
| IBPS Crash Course - Financial Awareness - Stock Market Terminology (Part-1) \| T-SAT |
| IBPS Crash Course - General English - Tenses - Past Tense \| T-SAT |
| IBPS Crash Course - General English - Tenses - Present Tense \| T-SAT |
| IBPS Crash Course - Banking Awareness - Evolution Of Indian Banking System \| T-SAT |
| IBPS Crash Course - Financial Awareness - Stock Market Terminology (Part-2) \| T-SAT |
| IBPS Crash Course - Computer Knowledge - MS Office - MS Word \| T-SAT |
| IBPS Crash Course - General English - Tenses - Future Tense \| T-SAT |
| IBPS Crash Course - General English - Tenses - Direct and Indirect Speech (Part-1) \| T-SAT |

## లో కాస్ట్ మోడల్ మేకింగ్: న్యూటన్ లాస్ మోడల్స్ తయారీ





న్యూటన్ ఫస్ట్ లా ప్రకారం బాహ్య బలం ప్రయోగించనంత వరకు నిశ్చలంగా ఉన్న వస్తువు నిశ్చలంగాను, ప్రయాణంలో ఉన్న వస్తువు ప్రయాణిస్తూనే ఉంటుందని అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్, ఎజిఎమ్ పి. మంజునాథ్ అన్నారు. టి-సాట్ వేదికగా ప్రతీ శుక్రవారం ప్రసారమవుతున్న లో కాస్ట్ మోడల్ మేకింగ్ కార్యక్రమంలో తక్కువ ఖర్చుతో న్యూటన్ లాస్ కు సంబంధించిన వివిధ మోడల్స్ ను తయారుచేసి ప్రయోగాత్మకంగా నిరూపించారు మంజునాథ్. అల్యూమినియమ్ చువ్వ, రెండు బాల్స్ ను ఉపయోగించి గురుత్వాకర్షణ బలాలు ఎలా పనిచేస్తాయో వివరించారు. మరో ప్రయోగంలో ఒక ఆలుగడ్డ, ఒక కత్తి, ఒక పటాకారును ఉపయోగించి నిశ్చలత్వంతో ఉన్న వస్తువుకు బలాన్ని ప్రయోగిస్తే ఏమవుతుందో వివరించారు. అలాగే మరికొన్ని వస్తువులను ఉపయోగించి న్యూటన్ లా మోడల్స్ ను తయారుచేసి ప్రయోగాలను చేశారు.

“సరిగ్గా మాట్లాడటం నేర్చుకోవడం మన వ్యక్తిత్వ నిర్మాణంలో ఎంతో కీలకం” – రామకృష్ణ పరమహంస

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## కరెంట్ అఫైర్స్: ఆగస్టు 2025 – తెలంగాణ

జాతీయ, అంతర్జాతీయ అంశాలపై ఆసక్తి లేనివారికి సైతం మన చుట్టూ ఏం జరుగుతుందో తెలుసుకోవాలనే ఆసక్తి ఉంటుంది. అలాంటి వారితో పాటు పోటీపరీక్షలు రాసే అభ్యర్థులకు విజ్ఞానాన్ని సరళ రూపంలో అందించేవే టి-సాట్ నెట్వర్క్ కరెంట్ అఫైర్స్ కార్యక్రమాలు. ఈవారం తెలంగాణ అంశాలు ప్రసారమయ్యాయి. అందులో బాలకార్మికుల కోసం మన ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేకమైన ఆపరేషన్ గురించిన వివరాలు, రాష్ట్రంలో రాజకీయంగా ఆసక్తిని రేపిన వివిధ కమీషన్ రిపోర్టులు, జీవన్ దాన్ కార్యక్రమం ప్రగతి, సైన్స్ కాంగ్రెస్ 2025 వివరాలు, బాలికల క్రీడల కోసం మన తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన అంతర్జాతీయ కార్యక్రమం, పోలీసు శాఖలో తీసుకొచ్చిన సంస్కరణలు, టైగర్ సెల్ వివరాలు, ప్రతిపాదిత ఐకానిక్ టవర్ విశేషాలు, ఇక బీసీ రిజర్వేషన్ల అంశంపై ప్రభుత్వ పురోగతి వంటి వివిధ తెలంగాణ సంఘటనలు తెలుసుకోవడానికి సులువైన మార్గం ఈ కార్యక్రమం.




## CURRENT AFFAIRS

| |
|---|
| Current Affairs - Regional Issues (August - 2025) \| T-SAT |
| Current Affairs - National Issues (August - 2025) (Part-1) \| T-SAT |
| Current Affairs - National Issues (August - 2025) (Part-2) \| T-SAT |
| Current Affairs - National Issues (August - 2025) (Part-3) \| T-SAT |
| Current Affairs - National Issues (August - 2025) (Part-4) \| T-SAT |
| Current Affairs - International Issues (August - 2025) (Part-1) \| T-SAT |
| Current Affairs - International Issues (August - 2025) (Part-2) \| T-SAT |

## చరిత్రలో ఈ రోజు సెప్టెంబర్ 16

- ప్రపంచ ఓజోన్ దినోత్సవం (UNO)
- మెక్సికో జాతీయ దినోత్సవం – 1810
- ఎంఎస్ సుబ్బలక్ష్మి భారతీయ సంగీత విద్వాంసురాలు, గాయని పుట్టినరోజు – 1916
- కేసర్బాయి కేర్కర్ (హిందూస్థానీ శాస్త్రీయ గాయకురాలు) మరణం – 1977
- భారతదేశం మరియు పాకిస్తాన్ ఉగ్రవాద నిరోధక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నారు – 2006
- రోనాల్డ్ రాస్ మరణం (మలేరియా పరాన్నజీవి దోమల ద్వారా వ్యాపిస్తుందని కనుగొన్నారు) – 1932
- సత్యం కంప్యూటర్స్ మాజీ అధిపతి బైరాజు రామలింగరాజు పుట్టినరోజు – 1954
- తెలుగు సినీ నటి రోజా రమణి పుట్టినరోజు – 1959
- భారత రాజకీయ నాయకుడు పి.చిదంబరం పుట్టినరోజు – 1945

"స్పష్టత లేకుండా మాట్లాడటం కన్నా మౌనంగా ఉండటమే మిన్న" – రమణ మహర్షి

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# నిరుద్యోగ యువత కోసం ఉద్యోగావకాశాల సమాచారం

## ఉద్యోగాలు :

- తెలంగాణ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డ్ లో డ్రైవర్స్, శ్రామిక్ పోస్టులు
- కపుర్తా – రైల్ కోచ్ ఫ్యాక్టరీ(స్పోర్ట్స్ కోటా)లో వివిధ పోస్టులు
- హిమాచల్ ప్రదేశ్ – ఎస్.జె.వి.ఎన్. లిమిటెడ్ లో వర్క్ మెన్ ట్రైనీ పోస్టులు
- ఆంధ్రప్రదేశ్ క్యాపిటల్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీలో చీఫ్ ఇంజినీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ తదితర పోస్టులు
- ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ లో స్పెషలిస్ట్ ఆఫీసర్ పోస్టులు
- ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ లో అప్రెంటిస్ పోస్టులు
- ముంబై –గ్లోబల్ అడల్ట్ టొబాకో సర్వే – ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ పాపులేషన్ సైన్సెస్ లో జూనియర్ రీసెర్చ్ ఆఫీసర్ పోస్టులు
- యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ లో అడిషనల్ గవర్నమెంట్ అడ్వకేట్, అసిస్టెంట్ లీగల్ అడ్వైజర్, అసిస్టెంట్ డైరెక్టర్ తదితర పోస్టులు
- కొచ్చిన్ షిప్ యార్డ్ లిమిటెడ్ లో గ్రాడ్యుయేట్, టెక్నీషియన్ పోస్టులు
- రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఆఫీసర్ గ్రేడ్–బి పోస్టులు
- పూణే – బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రలో మేనేజర్ పోస్టులు
- కపుర్తా – రైల్ కోచ్ ఫ్యాక్టరీ(స్పోర్ట్స్ కోటా)లో వివిధ పోస్టులు
- న్యూఢిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డులో ఫ్యాకల్టీ పోస్టులు
- రైల్వే రిక్రూట్మెంట్ బోర్డులో సికింద్రాబాద్ జోన్ లో వివిధ పోస్టులు
- రాయబరేలి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాసూటికల ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ లో అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులు

"ఆందోళన మనిషిని బలహీనుడిని చేస్తుంది" – మార్క్ ట్వైన్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# నిరుద్యోగ యువత కోసం ఉద్యోగావకాశాల సమాచారం

## ఉద్యోగాలు :

- న్యూఢిల్లీలో ప్రసార భారతి కంటెంట్ మేనేజర్, మేనేజర్ పోస్టులు
- మినీరత్న కంపెనీ HSCC ఇండియా లిమిటెడ్ లో జనరల్ మేనేజర్, సీనియర్ మేనేజర్, డిప్యూటీ మేనేజర్ పోస్టులు
- సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, మేనేజర్, డిప్యూటీ మేనేజర్ పోస్టులు
- ఇందిరాగాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెవలప్మెంట్ రీసెర్చ్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్, లైబ్రేరియన్ పోస్టులు
- ప్రభుత్వ సంస్థ హెచ్ ఎల్ ఎల్ లైఫ్ కేర్ లిమిటెడ్ లో సీనియర్ మేనేజర్, డిప్యూటీ మేనేజర్ పోస్టులు
- కొంకణ్ రైల్వే కార్పొరేషన్ లిమిటెడ్ లో అసిస్టెంట్ ఇంజినీర్, మేనేజర్ పోస్టులు
- హైదరాబాద్ ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ లో టెక్నికల్ ఆఫీసర్–సీ పోస్టులు
- వరంగల్ లో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో జూనియర్ రీసెర్చ్ ఫెలో పోస్టులు
- హైదరాబాద్ లోని రాజేంద్ర నగర్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ అండ్ పంచాయతీ రాజ్ లో డేటా ఎన్యూమరేటెడ్ పోస్టులు
- శ్యామప్రసాద్ ముఖర్జీ పోర్టులో అసిస్టెంట్ మేనేజర్, అసిస్టెంట్ సెక్రటరీ, డిప్యూటీ మెటీరియల్స్ మేనేజర్ పోస్టులు
- ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ లో స్పెషలిస్ట్ ఆఫీసర్ పోస్టులు

## ప్రవేశాలు :

- మద్రాసు ఐఐటీ ఫ్రీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ)– స్కూల్ టీచర్ల కోసం "ఏఐ ఫర్ ఎడ్యుకేటర్స్" పేరుతో ఉచిత ఆన్ లైన్ కోర్సుల ప్రవేశాల భర్తీకి ప్రకటన విడుదల.



All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

## చరిత్రలో ఈ రోజు–సెప్టెంబర్ 17

- ప్రముఖ గాంధేయవాది, స్వాతంత్ర్య సమర యోధుడు వావిలాల గోపాలకృష్ణయ్య జననం – 1906
- భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడి పుట్టినరోజు – 1950
- భారతదేశపు చిత్రకారుడు ఎం.ఎఫ్. హుసేన్ జననం – 1915
- తెలంగాణ విమోచన దినోత్సవం – 1948
- తెలుగు సినీ నిర్మాత మరియు పారిశ్రామికవేత్త తిక్కవరపు సుబ్బరామిరెడ్డి పుట్టినరోజు – 1943
- ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసుడు లాల్గుడి జయరామన్ జననం – 1930
- భారతీయ కామిక్స్ సృష్టికర్త అనంత్ పాయ్ జననం - 1929

## మనోమిత్ర: లిటిల్ మైండ్స్ – బిగ్ కేర్ ప్రత్యక్ష కార్యక్రమం




చిన్న వయస్సులో ఎదుగుదలలో వచ్చే మానసిక సమస్య జీవితంపై ఎలాంటి ప్రభావం చూపుతుందో తెలుపుతూ, తల్లిదండ్రులు ఎలా గుర్తించాలి, ఎలాంటి పరీక్షలు ఉంటాయో క్లినికల్ సైకాలజిస్ట్ డా. వెంకటసుబ్బయ్య చెన్నంశెట్టి తెలియజేశారు. టి–సాట్ నెట్వర్క్ నిర్వహించిన మనోమిత్ర కార్యక్రమంలో లిటిల్ మైండ్స్ – బిగ్ కేర్ అనే అంశంపై డా. వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ చిన్న పిల్లల మానసిక సమస్యలు సమాజం పరంగా 6.47 శాతం, స్కూల్స్ పరంగా 23.3 శాతం ఉందని తెలిపారు. పర్సన్ డిసేబుల్ చట్టం, చైల్డ్ హుడ్ డిప్రెషన్, పిల్లలు మొబైల్, టీవీ ల పట్ల మొగ్గు చూపడానికి, అలాగే చిన్న పిల్లల సూసైడ్ కారణాలు, ఆటిజం, లారింగ్ డిసెబిలిటీ, పిల్లవాడి పై తల్లిదండ్రుల ప్రభావం ఏ విధంగా ఉంటుందో తెలిపారు. చివరికి చిన్న పిల్లల సైకాలజికల్ డెవెలప్మెంట్ విషయంలో తల్లిదండ్రులు, స్కూల్ వ్యవస్థ శ్రద్ధ చూపడం ద్వారా వారి మానసిక పరిస్థితులను తగ్గించవచ్చని తెలిపారు.

## చరిత్రలో ఈ రోజు- సెప్టెంబర్ 18

- చిలీ జాతీయ దినోత్సవం - 1810
- ప్రపంచ నీటి పర్యవేక్షణ దినం
- బ్రెజిల్ ఫుట్‌బాల్ ఆటగాడు రొనాల్డో పుట్టినరోజు – 1976
- వాయేజర్ 1 ఉపగ్రహం చంద్రుడు మరియు భూమి యొక్క చిత్రాలను తీసింది – 1977
- మహమ్మద్ హిదయతుల్లా (భారత మాజీ ఉపాధ్యక్షుడు) మరణం – 1992
- డాక్టర్ అమర్ చంద్ జోషి జన్మదినం – 1908
- భారత సినిమా నటి షబానా అజ్మీ పుట్టినరోజు – 1950

"జీవితంలో క్రితం రోజూ కన్నా కాస్తో, కూస్తో కొత్త విషయాలు నేర్చుకుంటూ ఉండాలి" – రవీంద్రనాథ్ ఠాగూర్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## చరిత్రలో ఈ రోజు సెప్టెంబర్ 19

- భారతదేశం మరియు పాకిస్తాన్ మధ్య సింధు నీటి ఒప్పందం కుదిరింది – 1960
- తాపీ ధర్మారావు (తెలుగు రచయిత, గీత రచయిత మరియు సామాజిక సంస్కర్త) పుట్టినరోజు – 1887
- కర్ణం మల్లేశ్వరి 2000 ఒలింపిక్స్ వెయిట్ లిఫ్టింగ్‌లో కాంస్య పతకం సాధించారు – 2000
- యునైటెడ్ స్టేట్స్ నావికాదళ అధికారిణి మరియు నాసా వ్యోమగామి సునీతా విలియమ్స్ పుట్టినరోజు – 1965
- మాండలిన్ విద్వాంసుడు ఉప్పలపు శ్రీనివాస్ మరణం – 2014
- నిజాం వ్యతిరేక పోరాటయోధుడు మరియు న్యాయవాది కాటం లక్ష్మీనారాయణ జననం – 1924
- బోయి భీమన్న(కవి) పద్మ భూషణ్ అవార్డు గ్రహీత, పుట్టినరోజు - 1911

### ఆరోగ్యమిత్ర: స్క్రీన్ ఎక్స్‌పోజర్ పెరిగితే 'మయోపియా' రావచ్చా?



నేటి కాలంలో మయోపియా రోజురోజుకు పెరగడమే కాకుండా దాని వలన ఎన్నో నష్టాలు వాటిల్లుతున్నాయని పేర్కొన్నారు కాటరాక్ట్ అండ్ రిఫ్రాక్టివ్ సర్జన్ డా. పి. రోహిణి అన్నారు. టి-సాట్ నెట్వర్క్ నిర్వహించిన ఆరోగ్యమిత్ర ప్రత్యక్ష కార్యక్రమంలో స్క్రీన్ ఎక్స్‌పోజర్ పెరిగితే మయోపియా రావచ్చా అనే అంశంపై డాక్టర్ మాట్లాడుతూ మయోపియా అంటే ఏమిటి, అవి ఎన్ని రకాలు, పిల్లల్లో మయోపియా ఏ విధంగా వస్తుందో, దాని లక్షణాలను వివరించారు. అలాగే లేజర్ చికిత్స ఏ వయస్సు వారికి చేస్తారో, స్క్రీన్ ఎక్స్‌పోజర్ సమయం, కంటికి సంబంధించిన గ్లాకోమా పద్ధతులు తెలిపారు. మయోపియా పై ప్రభుత్వం కొన్ని కార్యక్రమాలను నిర్వహిస్తుందని, పిల్లల కంటి విషయంలో తల్లిదండ్రులు, స్కూల్ వ్యవస్థ శ్రద్ధ చూపించాలని చెబుతూ, దానికి తగిన చికిత్స విధానాలను తెలియజేశారు.

## చరిత్రలో ఈ రోజు- సెప్టెంబర్ 20

- ఇస్రో శ్రీహరికోట నుండి 1,950 కిలోల ఎడుసాట్ (విద్యా సామర్థ్యాలకు భారతదేశం యొక్క మొట్టమొదటి ప్రత్యేక ఉపగ్రహం) ను ప్రయోగించింది – 2004
- తెలుగు సినిమా నటుడు, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత డా.అక్కినేని నాగేశ్వరరావు జననం – 1924
- సుప్రసిద్ధ తెలుగు శాస్త్రవేత్త, ఎ.యస్.రావు గా ప్రసిద్ధుడైన అయ్యగారి సాంబశివరావు జననం – 1914
- హిందూ మొదట వారపు సంచికగా ప్రచురించబడింది – 1878
- మొఘల్ సామ్రాజ్యపు నాలుగవ చక్రవర్తి జహాంగీర్ జననం – 1569
- అన్నీ బెసెంట్ మరణం (మహిళా హక్కుల కార్యకర్త, రచయిత, వక్త) - 1933

"స్వశక్తిపై ఆధారపడిన వ్యక్తి ఎప్పటికీ ఆనందంగా ఉంటాడు" - రూజ్‌వెల్ట్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...


## రైతుమిత్ర: వరి సాగులో వచ్చే తెగుళ్ళు – సస్యరక్షణ చర్యలు



తెలంగాణలో వరి పంటను సుమారు 65 లక్షల హెక్టార్లలో అధికంగా సాగు చేస్తున్నారని వ్యవసాయ శాస్త్రవేత్త డా. టి. కిరణ్ బాబు తెలియజేశారు. ఈ వారం టి-సాట్ నెట్వర్క్ నిర్వహించిన వ్యవసాయం ప్రత్యక్ష కార్యక్రమంలో పాల్గొని ప్రస్తుతం వాతావరణానికి అనుకూలంగా వరి పంట సాగులో వచ్చే తెగుళ్లు – సస్యరక్షణ చర్యల అంశంపై రైతులకు సలహాలు, సూచనలు అందించారు. తెలంగాణలో వరి తర్వాత అధిక విస్తీర్ణంలో ప్రత్తి, కంది, పెసర పంటలను సాగు చేస్తున్నారని తెలిపారు. వరి పంటలో వచ్చే తెగులు నివారణ చర్యలు, విత్తనోత్పత్తి, సస్యరక్షణ చర్యలు వాటి జాగ్రత్తల గురించి వివరించారు. అలాగే వాతావరణానికి అనుకూలమైన నూతన వరి రకాలను ఎంచుకోవలన్ని తెలుపుతూ, పంట పొలాలను గమనిస్తూ అనువైన రసాయన ఎరువులను వాడడం ద్వారా ఎక్కువ లాభం పొందవచ్చన్నారు .

## చరిత్రలో ఈ రోజు- సెప్టెంబర్ 21

- అంతర్జాతీయ శాంతి దినోత్సవం
- జీవావరణం రోజు
- ప్రపంచ అల్జీమర్స్ డే
- తెలంగాణ ఉద్యమ నాయకులలో ప్రముఖుడైన కొండా లక్ష్మణ్ బాపూజీ మరణం – 2012
- గురాజాడ వెంకట అప్పారావు (నాటక రచయిత, కవి) జయంతి – 1862
- ప్రముఖ తెలుగు, తమిళ, కన్నడ సినిమా దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు పుట్టినరోజు- 1931
- భారతీయ చలన చిత్ర నటీమణి కరీనా కపూర్ పుట్టినరోజు – 1980



""ఏ పనినైనా ప్రేమతో చేసి చూడండి, అది మీ జీవితాన్ని సంతోషపరుస్తుంది" – మదర్ థెరెసా

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

# T-SAT NETWORK

## NEXT WEEK PROGRAMMES

### వచ్చే వారం ప్రత్యేక, ప్రత్యక్ష కార్యక్రమాలు

ప్రత్యక్ష ప్రసారాలు: నిపుణ లో

ప్రత్యక్ష ప్రసారాలు: విద్య లో

సెప్టెంబర్ 22nd Rythumithra

04:00PM – 05:00PM

సెప్టెంబర్ 23rd Horticulture

04:00PM – 05:00PM

సెప్టెంబర్ 24th Saagu Chattalu

04:00PM – 05:00PM

సెప్టెంబర్ 26th Aarogya Mithra

04:00PM – 05:00PM

సెప్టెంబర్ 27th Vyavasayam

04:00PM – 05:00PM

సెప్టెంబర్ 28th Spoorthy

11:00AM – 12:00PM



“తన ను

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

| ప్రత్యేక ప్రసారాలు: నిపుణ | ప్రత్యేక ప్రసారాలు: విద్య |
|---|---|
| సెప్టెంబర్ 22 నుంచి సెప్టెంబర్ 28 వరకు<br>VYAVASAYAM SPECIAL 05:00AM – 06:00AM<br>సెప్టెంబర్ 22 నుంచి సెప్టెంబర్ 28 వరకు<br>GS FOR ALL COMPETITIVE EXAMS<br>12:00PM – 01:00PM 03:00PM – 04:00PM<br>సెప్టెంబర్ 22 నుంచి సెప్టెంబర్ 28 వరకు<br>CURRENT AFFAIRS 01:30PM – 02:00PM<br>సెప్టెంబర్ 22 నుంచి సెప్టెంబర్ 28 వరకు DR. BRAOU 02:00PM – 03:00PM<br>సెప్టెంబర్ 25th MANO MITHRA 04:00PM – 05:00PM<br>సెప్టెంబర్ 22 నుంచి సెప్టెంబర్ 28 వరకు<br>RRB GROUP-D 05:00PM – 05:30PM 05:30PM – 06:00PM<br>06:00PM – 06:30PM 06:30PM – 07:00PM<br>సెప్టెంబర్ 22 నుంచి సెప్టెంబర్ 28 వరకు IBPS07:00PM – 07:30PM<br>07:30PM – 08:00PM 08:00PM – 09:00PM సెప్టెంబర్ 15 నుంచి సెప్టెంబర్ 21 వరకు<br>RRB GROUP-D 05:00PM – 05:30PM 05:30PM – 06:00PM<br>06:00PM – 06:30PM 06:30PM – 07:00PM సెప్టెంబర్ 15 నుంచి సెప్టెంబర్ 21 వరకు IBPS 07:00PM – 07:30PM<br>07:30PM – 08:00PM 08:00PM – 09:00PM | సెప్టెంబర్ 22 నుంచి సెప్టెంబర్ 28 వరకు RRB GROUP-D<br>05:00AM – 05:30AM 05:30AM – 06:00AM<br>06:00AM – 06:30AM 06:30AM – 07:00AM<br>సెప్టెంబర్ 22 నుంచి సెప్టెంబర్ 28 వరకు IBPS<br>07:00AM – 07:30AM 07:00AM – 08:00AM 08:00AM – 09:00AM<br>సెప్టెంబర్ 22 నుంచి సెప్టెంబర్ 28 వరకు SIET 0:00AM - 10:30AM<br>10:30AM - 11:00AM 12:30PM - 01:00PM 01:55PM - 02:25PM<br>02:40PM - 03:10PM 03:35PM - 04:05PM 04:10PM - 04:40PM<br>సెప్టెంబర్ 22 నుంచి సెప్టెంబర్ 28 వరకు NMMS11:00AM - 11:30AM<br>11:30AM - 12:00PM<br>సెప్టెంబర్ 22th AAROGYAMITHRA 11:00AM - 12:00PM<br>సెప్టెంబర్ 28th MANOMITHRA 12:00PM – 01:00PM<br>సెప్టెంబర్ 22 నుంచి సెప్టెంబర్ 28 వరకు DR. BROAU 01:00PM – 01:55PM<br>సెప్టెంబర్ 22 నుంచి సెప్టెంబర్ 28 వరకు CURRENT AFFAIRS 03:10PM – 03:35PM<br>సెప్టెంబర్ 22 నుంచి సెప్టెంబర్ 28 వరకు GS FOR ALL COMPETITIVE EXAMS<br>05:00PM - 05:30PM 05:30PM - 06:00PM<br>09:00PM - 09:30PM 09:30PM - 10:00PM<br>సెప్టెంబర్ 22nd Spoorthy05:00PM – 06:00PM |

Editorial Team

Bodanapally Venugopal Reddy, CEO T-SAT

Sadiq Pasha, Executive Director; P. Linga Reddy, General Manager; M. Narsinga Rao, Manager-Graphics/Animation; B. Suryanarayana; Dr. N. Bhupal Reddy; Gangadi Sudheer ; M.V. Sowjanya; K. Raghavender Reddy

Watch Live
YouTube Subscribe https://www.youtube.com/tsatnetwork
LIKE US ON facebook https://www.facebook.com/tsatnetwork
Follow us on X https://www.x.com/tsatnetwork
SUBSCRIBE NOW
GET IT ON Google Play
DOWNLOAD ON THE App Store



All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET